ఓట్ ఫర్ కార్ : నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్






గులాబీల జెండలమ్మ : నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో పాట పాడుతున్న మధుప్రియ



బాగున్నావా బుజ్జీ : సభలో చిన్నారికి కరచాలనం చేస్తున్న మంత్రి అల్లోల కోడలు దివ్యా రెడ్డి



అంతులేని అభిమానం : నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో కేరింతలు కొడుతున్న యువకులు

మరోసారి ఆశీర్వదించండి : మాట్లాడుతున్న నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



హరిత కానుక : సీఎం కేసీఆర్‌కు మొక్కను అందజేస్తున్న మంత్రి ఐకే రెడ్డి కొడుకు గౌతమ్ రెడ్డి




- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కదిలిన ప్రజానీకం
- గులాబీమయమైన నిర్మల్ జిల్లా కేంద్రం



అధినేతకు వీర తిలకం : సీఎం కేసీఆర్‌కు బొట్టు పెడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

# జై బీఆర్ఎస్.. జైజై కేసీఆర్

## నినాదాలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం

జై బీఆర్ఎస్.. జైజై కేసీఆర్.. అల్లోల జిందాబాద్.. నినాదాలతో ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణం దద్దరిల్లింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి జనవాహిని కదిలింది. పట్టణం నలువైపులా గులాబీ మయమైంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రసంగం వినేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వాహనాలు, కాలినడకన తరలిరావడంతో ప్రభంజనాన్ని తలపించింది. జనాల విజిల్స్.., కేరింతలు.., చప్పట్లు.., సెల్ఫీలతో ఈ ప్రాంతం మురిసిపోయింది.



అమ్మలారా ఆశీర్వదించండి : సభలో మహిళలకు దండం పెడుతున్న మంత్రి అల్లోల కోడలు దివ్యారెడ్డి



దళపతికి దట్టి : సీఎం కేసీఆర్‌కు దట్టి కడుతున్న ముస్లింలు



ఉండు బిడ్డా.. మన కండువా కడుతా : చిన్నారి తలకు గులాబీ కండువా కడుతున్న తల్లి



బండెక్కి.. బైలెల్లి..



అదిగో పెద్దాయన వచ్చిండు సూడు : సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌ను చూపిస్తున్న మహిళ